జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 1 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04



### జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు
## ముక్తపుర్ కుర్రాడు ఎపిక

**భూదాన్ పోచంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 71వ జిల్లా స్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు సెలెక్షన్స్ లో భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన మరాఠీ లింగస్వామి ఎంపికయ్యారు. ఇందులో సెలెక్ట్ అయినా క్రీడాకారులు ఆదిలాబాద్ జిల్లాలో ఫిబ్రవరి 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే 71వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పవర్ యువజన సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కబడ్డీలో ఇలాగే రాణించి రాష్ట్ర స్థాయిలో లింగస్వామి సెలెక్ట్ అయి గ్రామనికి పెరు ప్రఖ్యాతలు తీసుకరావాలని అభినందించారు.





# ఫాంహౌస్‌లో కేసీఆర్..
# కుంభకర్ణుడి నిద్ర

- దమ్ముంటే అసెంబ్లీకి రా..
- కేటీఆర్, హరీష్‌రావు నా కాలి గోటికి సరిపోరు
- బిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బొంద పెట్టుకుండు
- అధికారంలో ఉన్నప్పుడు అందరినీ మోసం చేసిండు
- మీతోని ఏమి కాదు...ఏమి చేయలేరు
- స్థానిక సంస్థలలో ఒక్క జడ్పీ స్థానం కూడా గెలవలేవు
- మేము తప్పుడు మాటలు చెప్పలేదు.. చెప్పినవన్ని చేస్తున్నాం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

కెసిఆర్ ఫామ్ హౌస్ లో కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవ చేశారు. శుక్రవారం నల్గొండలోని సెయింట్ ఆల్ ఫన్స్ స్కూల్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వారంతా తన కాలి గోటికి కూడా సరిపోరని అభివర్ణించారు. ప్రతిపక్షహొదాలో ఉన్న కెసిఆర్ గత ఆరు నెలలుగా తన ఫామ్ హౌస్ లో పండుకొని కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు. బయటికి వచ్చి నీ తడాఖా ఏందో చూపిస్తా అంటున్నావు గా.. చూడడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకుండా డిపాజిట్లు కోల్పోయారని విమర్శించారు. ఇంకా ఆయన ఇప్పుడేం చూపిస్తాడని ఎద్దేవ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర ఏమీ లేదని అన్నారు. సకలజనుల సమ్మెతో పాటు పార్లమెంట్ లో మేమంతా కొట్లాడినందుకు, శ్రీకాంత చారి లాంటి వారు ఎంతోమంది ప్రాణత్యాగం చేయడంతో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని అన్నారు.
తెలంగాణ కోసం మేమంతా పదవి త్యాగం చేసి మళ్లీ తీసుకోలేదని పేర్కొన్నారు.

వివరాలు 2లో..



## శబాష్ పైళ్ల శేఖర్ రెడ్డి : కేటీఆర్

- భువనగిరి నియోజకవర్గ ప్రజలకు 10యేండ్లు బి ఆర్ ఎస్ హయాంలో మంచి సేవలు అందించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల గ్రేట్
- శబాష్ పైళ్ల శేఖర్ రెడ్డి అంటూ ఖితాబు ఇచ్చిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రాబోయేది మన ప్రభుత్వమే
- కాంగ్రెస్ అరాచకపు పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లండి మాజీ ఎమ్మెల్యేకు సూచించిన కేటీఆర్

వివరాలు 5లో..




### భూతగాదాల నేపథ్యంలో....
## హత్యాయత్నం
### వ్యక్తిపై కత్తులతో దాడి... తీవ్ర గాయాలు, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స

*మిర్యాలగూడ, జనవరి 31, (ప్రజాజ్యోతి ):*

భూ తగాదాల నేపథ్యంలో వ్యక్తి పై ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో జరిగింది. పోలీసులు బాధితుల కథనం మేరకు దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన అల్లం మహేష్, మంద శేఖర్ కుటుంబాల మధ్య భూమి

వివరాలు 9లో..



# ఫామ్ హౌస్ లో కెసిఆర్

# కుంభకర్ణుడి నిద్ర



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**కెసిఆర్ ఫామ్ హౌస్ లో కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవ చేశారు. శుక్రవారం నల్గొండలోని సెయింట్ ఆల్ ఫన్స్ స్కూల్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వారంతా తన కాలి గోటికి కూడా సరిపోరని అభివర్ణించారు. ప్రతిపక్ష హెూదాలో ఉన్న కెసిఆర్ గత ఆరు నెలలుగా తన ఫామ్ హౌస్ లో పండుకొని కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేశారు. బయటికి వచ్చి నీ తడాఖా ఏందో చూపిస్తా అంటున్నావు గా.. చూడడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకుండా డిపాజిట్లు కోల్పోయారని విమర్శించారు. ఇంకా ఆయన ఇప్పుడేం చూపిస్తాడని ఎద్దేవ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర ఏమీ లేదని అన్నారు. సకలజనుల సమ్మెతో పాటు పార్లమెంట్ లో మేమంతా కొట్లాడినందుకు, శ్రీకాంత చారి లాంటి వారు ఎంతోమంది ప్రాణత్యాగం చేయడంతో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని అన్నారు.తెలంగాణ కోసం మేమంతా పదవి త్యాగం చేసి మళ్లీ తీసుకోలేదని పేర్కొన్నారు.

కెసిఆర్, ఆ పార్టీ నేతలు రాజీనామాలు చేయడం, ఉప ఎన్నికలకు పోవడం, ఆంధ్రోళ్ల దగ్గర డబ్బులు దండుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు నల్గొండ జిల్లాలో ప్రాజెక్టును పూర్తి చేస్తానని విస్మరించాడని ధ్వజమెత్తారు. ఇక్కడ ఒక్క ఇల్లు కూడా నిర్మించి పేదలకు ఇవ్వలేదని ఆరోపించారు. 80 శాతం పూర్తి చేసిన సొరంగాన్ని కూడా కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. తాము రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తిచేసుకుని సీఎం రేవంత్ రెడ్డితో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. బస్వాపురం, గంధమల్ల రిజర్వాయర్లకు రూ. 390 కోట్లు మంజూరు చేయించుకుని పనులు పూర్తి చేయించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కెసిఆర్ ఇవన్నీ మర్చిపోవడంతోనే గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. పలు స్థానాలలో డిపాజిట్లు కూడా దక్కలేదని పేర్కొన్నారు. కెసిఆర్ చేసినవన్నీ దొంగ దీక్షలు, 10 ఏండ్లు మాటల గారడితో పాలన సాగించాడని విమర్శించారు. కెసిఆర్ నీకు, దమ్ము ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని అన్నారు.కేటీఆర్ లాంటి చిల్లర బ్యాచ్ తో మాట్లాడమని, అసెంబ్లీకి వస్తే నీతోనే తాడోపేడో తేల్చుకుంటామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తుందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదుగురు జడ్జిల ఫోన్లు కూడా టాపింగ్ చేశారని అన్నారు.

దీంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి రావడంలేదని అన్నారు. వారు వస్తే మేము జైలుకు పోతామని కెసిఆర్ వాళ్ళ వద్దకు హరీష్ రావును పంపి రావద్దని చెప్పాడని అన్నారు. వీటన్నింటిపై కేసులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధిపై చర్చించడానికి కేసీఆర్ ఏ జిల్లాకు వచ్చిన మాట్లాడానికి సిద్ధమేనని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. నల్గొండ ను దత్తత తీసుకుంటానని ఇక్కడి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. 970 ఇండ్లు కట్టి ఎవరికి ఇవ్వలేదని అన్నారు. వీటిని మూడు కోట్లు పెట్టి రిపేర్ చేయించి పేద ప్రజలకు ఇస్తామని అన్నారు. పార్టీల కచ్చితంగా అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని విమర్శించారు. అయినప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని అన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా అమలు చేస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం సంపత్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం రామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఏ ఆర్ లియన్ నూతన వస్త్రాలయం ప్రారంభం

**- వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి**

**- మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, 44 వ వారు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి,జనవరి 31(ప్రజాజ్యోతి):**వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని,నాణ్యమైన బ్రాండెడ్ దుస్తుల అమ్మకం ద్వారా మంచి పేరు సంపాదించాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు 44 వ వార్డులో కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ లియన్ న్యూ ట్రెండ్స్ వస్త్ర దుకాణాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా వుండే ఎంజి రోడ్ లో యువత మరియు పిల్లల కోసం ఆధునిక బ్రాండెడ్ షోరూం ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. వ్యాపార వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని అన్నారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ షోరూం యజమానులు వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే షోరూం ఏర్పాటుచేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల వీరమల్లు గంగా భవాని,దుకాణ యజమానులు అక్కినపల్లి జానకిరాం,బత్తుల సుభాషిణి రెడ్డి,రేపాల సుధీర్ రెడ్డి,రేపాల దేవేందర్ రెడ్డి,ఎల్గూరి వెంకటేశం గౌడ్,కొప్పుల రాంరెడ్డి,జంగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రప్రభుత్వం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని

## అధికారికంగా నిర్వహించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాజ్యోతి):**ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ పెనుగొండ క్షేత్రంలోని శ్రీ వాసవి మాతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వాసవి మాత ఆత్మార్పణ చేసుకున్న రోజును అధికారికంగా నిర్వహించి ఆర్యవైశ్యులను గౌరవించాలన్నారు. త్వరలో జరగబోవు మున్సిపల్ గ్రామపంచాయతీ,జిల్లా పరిషత్తులో ఆర్యవైశ్యులకు ఎక్కువ స్థానాల కేటాయించాలని కోరారు.

## నూరు శాతం ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేయాలి

**- యల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలి**

**- కోదాడ మున్సిపాల్టీ మాస్టర్ ప్లాన్ సర్వేని ప్రారంభించిన**

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)**

**- మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి...పి. రాంబాబు**

**కోదాడ టౌన్, జనవరి 31 (ప్రజా జ్యోతి):** కోదాడ మున్సిపాల్టీ లో నూరు శాతం ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేయాలని అధికారులకి జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి పి. రాంబాబు సూచించారు. శుక్రవారం కోదాడ పురపాలక సంఘ కార్యాలయంలో వివిధ విభాగముల అధిపతులతో సమీక్షా సమావేశము నిర్వహించినారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో యల్. ఆర్. యస్. స్కీమ్ క్రింద వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా, పట్టణములో పారిశుధ్య కార్యక్రమములు రోజు వారీగా నిర్వహించవలసినదిగా ఆదేశించినారు. తదుపరి కట్టకొమ్ముగూడెం బైపాస్ రోడ్డు ఖాళీ స్థలములో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ తయారిలో భాగంగా అన్ మ్యాన్ ఏరియల్ వెహికిల్ (యుఏవి/డ్రోన్) ద్వారా సర్వేను ప్రారంభించినారు. ఈ మాస్టర్ ప్లాన్ తయారిలో పాల్గొను సర్వే ఆఫ్ ఇండియా టీమ్ వారిని వివరములు అడిగి తెలుసుకున్నారు. త్వరగా సర్వే కార్యక్రమమును పూర్తి చేయవలసినదిగా తెలియజేసినారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఏ. రమాదేవి, డిస్ట్రిక్ట్ టౌన్ ప్లానింగ్ అధికారి మాధవి , టౌన్ ప్లానింగ్ అధికారి జి. రమేష్, మేనేజరుబి. సాయిలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ యమ్. ప్రసాద్, అకౌంటెంట్ షేక్ హమీద్ బాబా, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడి మృతి




**తుంగతుర్తి జనవరి 31 ( ప్రజా జ్యోతి)** తాటి చెట్టు పైనుంచి పడి ఓ గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన గురువారం తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ కథనం ప్రకారం.. అన్నారం గ్రామానికి చెందిన తండ రాజయ్య (53) తండ్రి చంద్రయ్య రోజు మాదిరిగానే గ్రామ పొలిమేర వద్ద కళ్ళు గీయడానికి తాటి చెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో మోకు జారి చెట్టు పైన నుంచి పడ్డాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

# మంచినీళ్లు పైప్ లైన్ కు మరమ్మతులు



**నకిరేకల్ జనవరి 31 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు లో వీటీకాలనీ నందు మంచినీళ్ల పైప్ లైన్ పగలడంతో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ మరమ్మతులు చేయించి మంచినీరు సరఫరాఅయ్యే విధంగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫిట్టర్ ఇబ్రాహీం పంప్ ఆపరేటర్ శ్రీనివాస్ సిబ్బంది రవి, రమేష్ పాల్గొన్నారు.

# బాధితురాలికి ఎమ్మెల్యే పరామర్శ



**నకిరేకల్, జనవరి 31(ప్రజా జ్యోతి)** కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన మట్టి సల్మాన్ కుమార్తె ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, బొజ్జ సుందర్, మట్టి సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన దైద



**నకిరేకల్, జనవరి 31 (ప్రజా జ్యోతి)** కట్టంగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాసరి సాయిలు మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శుక్రవారం మృతదేహంపై కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. దాన సంస్కారాల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, బొల్లెపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, కట్టంగూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అబ్బగోని శ్రీను, నాగేష్, సైదులు, రాములు, నాగరాజు, నరేందర్ సైదులు పెద్ద రాములు, రామ లచ్చయ్య, ఎల్లయ్య, సిద్దు, శివకుమార్, భరత్, అజయ్, సైదులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుడి కారును ప్రారంభించిన దైద

**నకిరేకల్, జనవరి 31 (ప్రజా జ్యోతి** పట్టణంలో ని బాబా సాహెబ్ గూడెనికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు గద్దపాటి వినయ్ కొనుగోలు చేసిన నూతన కారును కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శుక్రవారం ప్రారంభించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వంటేపాక యాదగిరి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మామిడికాయల నాగయ్య, పందిరి సతీష్,నల్లగొండ మహేష్, దైద సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఐ ఎస్ ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయండి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాజ్యోతి)**:సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డు నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమైక్య యొక్క జాతీయ సమావేశాలుఫిబ్రవరి 9,10 తారీకులలో మన రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో రెండు రోజులపాటు ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు నిర్వహిస్తున్నారని వాటిని జయప్రదం చేయడానికి సూర్యాపేట జిల్లా నుండి పెద్ద ఎత్తున విద్యార్థి నాయకులు తరలి రావాలని అన్నారు. ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్లోని లక్నోలో ఆవిర్భవించి బ్రిటిష్ పరాయి పాలకుల బానిసరి నుంచి మాతృభూమి విముక్తికై విరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మొట్టమొదటి విద్యార్థి సంఘం,89 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన విప్లవ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో అనునిత్యం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ముందుందన్నారు. నేటి విద్యా విధానాన్ని మారుస్తూ నూతన జాతీయ విద్యా విధానాన్ని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని,అందులో బాగా విద్యని ప్రైవేటీకరణ కాషాయీకరణేస్తున్నారని,విద్యార్థులకు స్ఫూర్తి అయిన భగత్ సింగ్ అంబేద్కర్ కెరియర్ నారాయణ గురు లాంటి వారి జీవిత చరిత్రలు,డార్విన్ సిద్ధాంతాన్ని అట్లాంటి పాఠ్యాంశాల నుంచి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తులుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారని అయన అన్నారు. బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతూ,హిజాబ్ వంటి అంశాలతో రెచ్చగొడుతున్నారన్నారు. మన రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు కేటాయించాల్సిన విద్యాసంస్థలను కేటాయించకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని



జిల్లాకు ఒక నవోదయ పాఠశాల కేంద్రీయ విశ్వవిద్యాలయం ట్రిబుల్ ఐటీ ఐఐఎం గిరిజన యూనివర్సిటీ లాంటి అనేక విద్య సంస్థలను నెలకొల్పడంలో తెలంగాణ విద్యార్థులు లోకానికి తీరని అన్యాయం చేస్తున్నారు అని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విద్యారంగంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ బోధన్యతల సిబ్బంది లెక్చరర్ పోస్టులను ఫీజు రీయింబర్స్మెంట్లను తక్షణమే అమలు చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ గంటలు జరుగుతున్న విద్యార్థి మరణాలు సంభవిస్తున్న ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయడం లేదని రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో పీజుల నియంత్రణ చట్టం అమలు కావడం లేదని,ఇలాంటి అనేక సమస్యల మీద జాతీయ సమితి సమావేశంలో చర్చించడం జరుగుతుందని,అందువల్ల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ఈ సమితి సమావేశాలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు రాజేష్,నవీన్,మహేష్,రాజు,వినయ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భవాని శంకర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

## - ఆలయ కమిటీ చైర్మన్ గా చెవ్వ బిక్షపతి



**వలిగొండ జనవరి 31(ప్రజాజ్యోతి న్యూస్)**: మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలోని శ్రీ భవాని శంకరా స్వామి ఆలయ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా చెవ్వ బిక్షపతి,వైస్ చైర్మన్ గా ఖమ్మంపాటి రమేష్, డైరెక్టర్లుగా పొన్నం రమేష్, పాల్వంచ గణేష్,కందుల నరేష్,కోమల్ల మచ్చగిరి,దేశ బోయిన మల్లేష్,బోదాసు బాలరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా చెవ్వ బిక్షపతి మాట్లాడుతూ ఆలయ కమిటీ ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ కందుల నరేష్,దేశబోయిన సూర్యనారాయణ,జంగం శంకరయ్య,దేశబోయిన బాలస్వామి,పంతంగి కిష్టయ్య,పంతంగి రాజు, దంతూరి రఘునాథం,రావి శ్రీనివాస్ రెడ్డి,బద్దం నరసింహ,జువ్వగాని సుమన్, సిరికొండ జహంగీర్,కందుల శ్రీను,మహమ్మద్ జానీ,కందుల అంజయ్య,జోర్క సంజీవ,గాడి పెల్లి రమేష్,మార్క వెంకటేష్, కొమ్ము రాజు,బోనాల మహేందర్,గాడిపెల్లి నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మీలా సత్యనారాయణ జయంతి సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం పంపిణీ

**సూర్యాపేట టౌన్,జనవరి 31(ప్రజాజ్యోతి)**:ప్రముఖ పారిశ్రామిక వేత్త సుధాకర్ పిసిసి వ్యవస్థాపకులు స్వర్గీయ మీలా సత్యనారాయణ 94 వ జయంతి సందర్భంగా సూర్యాపేట ఏరియా ఆసుపత్రి నందు పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ భానుపురి సేవా బృందం సభ్యులు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మీలా సత్యనారాయణ సుధాకర్ పివిసి సంస్థను స్థాపించి వందలాది మందికి ఉద్యోగాలు,ఉపాధి కల్పించారని అన్నారు. మారుతి విద్యానికేతన్ స్థాపించి,గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని,సుధాబ్యాంకును స్థాపించారని కొనియాడారు. సుధాబ్యాంకు చిన్న వ్యాపారులకు రుణాలు అందజేస్తూ సహకార బ్యాంకులకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మీలా సత్యనారాయణ జయంతి సందర్భంగా ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు,వారి సహాయకులకు అల్పాహారం



పంపిణీ చేయడం సంతోషంగా వుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము,జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాతంగి లచ్చయ్య జ్ఞాపకార్థం డప్పుల పంపిణీ

## కలకోవ గ్రామంలో డప్పులు అందజేస్తున్న బి.ఎస్.పి.కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ మాతంగి ఏసుబాబు"కుటుంబసభ్యులు

**మునగాల: జనవరి 31 (ప్రజా జ్యోతి): -**మునగాల మండలపరిధిలోని, కలకోవ గ్రామంలో మాతంగి లచ్చయ్య జ్ఞాపకార్థ వారి కూతురు పాతకోట్ల సరిత లచ్చయ్య, వారి కుమారుడు మాతంగి ఏసుబాబు చేతుల మీదగా ఎమ్మార్పీఎస్ కలకోవ గ్రామశాఖ వారికి శనివారం 10 డప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాతంగి ఏసుబాబు మాట్లాడుతూ,మానాన్న జ్ఞాపకార్థంగా ఈ కలకోవ గ్రామంలో డప్పుకులు ఇవ్వడం చాలా సంతోషంగాఉందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగాముందుకొచ్చి ఎమ్మార్పీఎస్ సంఘానికి సాయ సహకారాలు అందించాలనివారు ఈసందర్భంగా కోరారు,మునుముందు మంచి కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని ఈ సందర్భంగావారు తెలిపారు, మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పుకులు వేల గొంతులు భారీ బహిరంగ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహణలో భాగంగా ఈడప్పులు అందజేయడం,మాకుటుంబం తరపున ఎమ్మార్పీఎస్ కు జాతి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈసందర్భంగా మాతంగిఏసుబాబు,కు వారి కుటుంబసభ్యులకు కలకోవ ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, డప్పుకు మాస్టర్ లంజపల్లి కోటయ్య, మునగలేటి వెంకన్న, చిర్రా గౌతం, పాతకోట్ల వికాస్, ఉప్పరి వంశీ, మునగలేటి మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గో బ్యాక్... భాస్కర్ రావు అంటూ...!

## - కాంగ్రెస్ నాయకుల నిరసన...వెనుదిరిగిన మాజీ ఎమ్మెల్యే



**దామరచర్ల, జనవరి 31,( ప్రజా జ్యోతి ):** బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పర్యటనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టిన సంఘటన దామరచర్ల మండలంలోని తాళ్ల వీరప్ప గూడెం గ్రామ శివారులో చోటుచేసుకుంది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూనిర్వాసితులకు ఉద్యోగాల కల్పనపై చర్చించేందుకు శుక్రవారం ప్లాంట్ వద్దకు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు వస్తున్నాడంటూ సోషల్ మీడియా వేదికగా పార్టీ ప్రచారం చేసింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు, భూ నిర్వాసితులు యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధనావత్ సిద్ధు నాయక్ ఆధ్వర్యంలో తాళ్ల వీరప్పగూడెం గ్రామ శివారులోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్దకు పెద్ద ఎత్తున చేరుకొని ప్లకార్డులు చేతభూని నినాదాలు చేశారు. తమకు అన్యాయం చేసి బిఆర్ఎస్ బినామీలకు పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇప్పించిన భాస్కరరావు ఏ ముఖం పెట్టుకొని వస్తావంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిద్ధు నాయక్ మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణం కోసం భూములు, ఇల్లు కోల్పోయిన మొదలకుంట, కపుర తండ, తాళ్ల వీరప్పగూడెం తదితర గ్రామాల నిర్వాసితులకు పదేళ్లు గడుస్తున్నా నేటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు. వారికి ఉద్యోగాల కల్పన కోసం దశాబ్ద కాలంలో ఏనాడు భాస్కరరావు ప్రయత్నించిన దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. ప్లాంట్ లో బినామీ కాంట్రాక్టుల పేరుతో నాయకులకు దోచి పెట్టిన ఘనత భాస్కరరావు ది అన్నారు. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి భూములు లేకపోయినా టిఆర్ఎస్ నాయకుల పేర్లు నిర్వాసితుల జాబితాలో ఎక్కించి, జాబ్ కార్డు లు ఇప్పించిన చరిత్ర భాస్కరరావుదని ఎద్దేవా చేశారు. పదేళ్లు స్థానికుల బాధలు పట్టని భాస్కరరావు ఏ ముఖం పెట్టుకొని మళ్లీ మాయ మాటలు చెప్పేందుకు వస్తున్నామని ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా పర్యటనకు వచ్చేందుకు సీనియర్ నాయకుడైన నీకు జ్ఞానం లేదా అంటూ ప్రశ్నించారు. తాము ప్రభుత్వంలోకి వచ్చి వంద రోజులు దాటకముందే నిర్వాసితులకు 160 మందికి గాను 133 మందికి జాబులు ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు తమ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేశాడని అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కల్లబొల్లి మాటలు చెప్పేందుకు వస్తే అడ్డుకుంటామని అన్నారు. ప్రజాధరణ కోల్పోయిన మిమ్మల్ని స్థానిక ఎన్నికల్లో కూడా ఓడించేందుకు ఈ ప్రాంత ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిరసన కార్యక్రమం సమాచారం అందుకున్న స్థానిక వాడపల్లి ఎస్సై హరికృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులతో మాట్లాడి విరమింపజేశారు. ఈ ఆందోళన పై సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు దామరచర్ల వరకు వచ్చి వెను తిరిగి వెళ్లిపోయాడని సమాచారం. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాయికింది చిన కోటయ్య, కేశవవులు, యూత్ కాంగ్రెస్ నాయకుడు శివ చరణ్ నాయక్, శివ, కిషన్ నాయక్, వెంకటేష్, మోహన్ రెడ్డి, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ , సైబర్ నేరాలపై అవగాహన : ఎస్ఐ రాంబాబు గౌడ్



**చిలుకూరు జనవరి 31 (ప్రజా జ్యోతి):** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు చిలుకూరు ఎస్ఐ రాంబాబు, కోదాడ షీ టీం ఏఎస్ఐ కృష్ణమూర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల లో షీటీమ్స్, సైబర్ నేరాల పైన, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశచూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు, మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు తెలంగాణ సాంఘిక బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కోదాడ షీ టీం మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య,చారి, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సిపిఎం పార్టీఆధ్వర్యంలో నీళ్ల సమస్యల పైన వినతిపత్రం

**మునగాల జనవరి 31 ప్రజాజ్యోతి): –** మునగాల మండలం రేపాల గ్రామంలో గత నాలుగు రోజులుగా నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మ రెడ్డి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆ పార్టీ కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత నాలుగు రోజులుగా ఎస్సీ కాలనీలో నీళ్లు లేక కాలనీ ప్రజలు పిల్లలు. వృద్దులు. ఇబ్బందులు పడుతున్నారనీ, వేసవి రాకముందే నీటి సమస్యలు ఇలా ఉంటే మరికొద్ది రోజుల్లో వేసవికకాలం లో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్యను తీర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంపంగు జానయ్య. సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్ , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు , పార్టీ సభ్యుడు పొనుగోటి నాగరాజు. డివైఎఫ్ఐ



మండల కమిటీ సభ్యులు పొనుగోటి సాయి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయురాలు



**ఆలేరు, జనవరి 31 (ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జీవశాస్త్ర ఫోరం రూపొందించిన స్టడీ మెటీరియల్ ను శుక్రవారం ఆలేరు మండలం టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేము మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ బుక్ రూపంలో విద్యార్థులకు అందించేందుకు కృషి చేసిన ప్రారంభ దాత ముస్త్యాల రవి కుమార్ ను అభినందిస్తూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, స్కూలుకు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఎంతో కష్టపడి రూపొందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులు శ్రద్ధగా చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బూడిద శ్రీనివాస్, ఎండి కాజా ఆలీ, కే వెంకటేష్, ఎస్ జయ శ్రీ, ఎం లింగయ్య తదితరులున్నారు.

## వరి పైరును పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి.



**మునగాల జనవరి 31 ప్రజాజ్యోతి): –** మునగాల మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామానికి చెందిన రేగంటి అరవింద్ అను రైతు గడ్డి పల్లి లోని వెంకట సాయి విత్తనాల కంపెనీ నుండి ఏడు ఎకరాలకు విత్తనాలు తీసుకొచ్చి నాటిన తర్వాత 45 రోజులకే కంకులు వచ్చి తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈని కంకులు వస్తున్నాయని వీడియో ద్వారా ఫిర్యాదు రాగా ఆ పొలాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి బుంగరాజు. పరిశీలన అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు చేసిన ఫిర్యాదులో వాస్తవం లేదని, వరి పైరు బాగుందని గమనించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ విషయంపై రైతును వివరణ కోరగా వారం రోజుల క్రితం పొలం తక్కువ ఎత్తులో ఉండడం వలన కంపెనీ వారి దగ్గరికి వెళ్లి ఆ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగిందని, గత వారం రోజుల నుండి నత్రజని ఎరువులు వాడుతూ సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల ప్రస్తుతం పైరు బాగుందని ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు స్వయంగా తెలియజేశారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఏ ఈ ఓ భవాని, రైతులు అరవింద్, వెంకన్నలు పాల్గొన్నారు.

## శివాలయం కమిటీ అధ్యక్షుడిగా చెరుపల్లి ముత్యాలు



**హాలియా,జనవరి31( ప్రజా జ్యోతి)** హాలియాలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు . అధ్యక్షుడిగా చెరుపల్లి ముత్యాలు ప్రధాన కార్యదర్శిగా వర్ర వెంకట్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా ముజ్జ శ్రీహరి, కుక్కడ రమేష్,మంద నర్సిరెడ్డి , తిరుపతయ్య,,అంకి శెట్టి రమేష్ గౌరవ సలహాదారుగా పిట్టల శంకర్ కోశాధికారిగా సముద్రాల అరవింద్ ఉపాధ్యక్షులుగా బందులు పెద్ద సైదులు,బొల్లెపల్లి శేఖర్ రాజు, నవీన్ రెడ్డి కార్యదర్శులుగా జంపాల అనంతయ్య, పీత వెంకటేశ్వరరాజు న్యాయ సలహాదారుగా కొమ్మనబోయిన శేఖర్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా నామని సుధాకర్ శ్రీనివాసరెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి,లక్ష్మణరావు,బూడిద గోవిందు పలువురు సభ్యులు ఎన్నికయ్యారు..ఎన్నికైన కమిటీ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు.

## మెమో పోయింది

**గరిడేపల్లి,జనవరి 31,(ప్రజా జ్యోతి ):** గరిడేపల్లి మండలం కోదండరాంపురం గ్రామానికి చెందిన మచ్చ శ్రీలత తండ్రి గురవయ్య అను నేను గురువారం మా ఊరి నుండి గరిడేపల్లి వెళ్ళి వస్తున్న సమయంలో నా యొక్క పదవ తరగతి,ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమోలు జారీ పోయాయి. దొరికిన వాళ్లు 63054 32359 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని కోరారు. అందించిన వారికి తగిన ప్రోత్సాహం ఉంటుందన్నారు.

## పిఏసిఎస్ సిబ్బంది పదవి విరమణ



**గరిడేపల్లి,జనవరి 31(ప్రజా జ్యోతి):** శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గత 40 సంవత్సరాల నుండి పనిచేస్తు న్న సిబ్బంది కేశగాని వెంకటేశ్వర్లు పదవి విరమణ పొందారు. వెంకటేశ్వర్లు తన ఉద్యోగ అనుభవాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ సంఘం సీఈవో నిడిగొండ కనకయ్య,డైరెక్టర్లు మంగళగిరి కృష్ణ,చనగాని సాంబయ్య, బానోత్ సైదులు,జాల వీరస్వామి,కామల్ల సుకన్య, బోల్లేపల్లి రామనాథం, పెమ్మగాని వెంకటేశ్వర్లు,కడప రజిత,సిబ్బంది పాలెల్లి అంజయ్య,నకిరికంటి సాయిలు,హరీష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీలను అమలు చేయాలి



**తుర్కపల్లి మండలం , జనవరి 31 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తామన్న ఆరు గ్యారంటీలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులు వంటి పథకాలను జనవరి 26న రాష్ట్రమంతటా అర్హులందరికీ ఇస్తామని చెప్పి మండలానికి ఒక చిన్న గ్రామాన్ని ఎంచుకొని ఇచ్చారని అన్నారు. రాష్ట్రం మొత్తం తక్షణమే పథకాలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్ ,మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మారాయన గౌడ్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బబొల్లు నరసింహ, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు చాంద్ పాషా, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి బిక్షపతి, గోర్ల రామచంద్రం, జక్కుల వెంకటేశం,, భీమారం కనకయ్య, వల్లకాటి వెంకటేశం, ఆకుల శ్రీను, ఆకుల భాస్కర్, పాముల ప్రవీణ్ ,బత్తుల అనిల్ ,సురేష్ నాయక్ ,శ్రీకాంత్ నాయక్ , గోనె విజయ్, గుండెబోయిన మల్లేశం, ఆకుల భాస్కర్, బినారం నర్సింలు, పాల్గొన్నారు

## మార్కండేయ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ



**భూదాన్ పోచంపల్లి, జనవరి 31(ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని అతిపురతనమైన శ్రీ మార్కండేయ దేవస్థానం 48వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భోగ వంశస్థులు పద్మశాలి మహాజన సంఘం ఉపాధ్యక్షులు భోగ నరసింహ నేతృత్వంలో శోభయాత్రగా తరలి మార్కండేయ స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సీత సత్యనారాయణ ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ కోశాధికారి యాదగిరి ధర్మకర్తలు భోగ వంశస్థులు భోగ చంద్రశేఖర్ భోగ రమేష్ విజయ్ కిరణ్ కుమార్ మధు బాల నరసింహ రాములు బసవలింగం మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శబాష్ పైళ్ల శేఖర్ రెడ్డి: కేటీఆర్

భువనగిరి,జనవరి 31 (ప్రజాజ్యోతి)హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో శుక్రవారం భువనగిరి,నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,ఆధ్వర్యంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన,ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య ను,సన్మానించిన,బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి,కేటీఆర్,గత 10యేండ్లు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గ ప్రజలకు,ఎనలేని సేవలు అందించారంటు శబాష్ పైళ్ల శేఖర్ రెడ్డి అంటూ ఖితాబు ఇచ్చారు. అదే విధంగా భువనగిరి నియోజకవర్గ పట్టణప్రజలకు,అందుబాటులో ఉండాలని రాబోయేది మన ప్రభుత్వమేనని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసం,చేస్తున్న విధానాన్ని ఎండగట్టి ప్రజల్లోకి తీసుకె ళ్లాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల కు సూచించిన కేటీఆర్ రాబోయే గ్రామ పంచాయతీ మరియు, మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచి తమ పార్టీ సత్తా చాటాలని తెలిపారు.



# అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేసి పేదలకు పంచాలి

### - సామాజిక సేవ కార్యకర్త గంధం సైదులు

**మునగాల జనవరి 31 (ప్రజాజ్యోతి):-** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని సామాజిక సేవ కార్యకర్త గంధం సైదులు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మునగాల గ్రామానికి 62 ఇండ్లు మంజూరు చేసిందని వీటిని ఎస్సీ కాలనీ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేపట్టిందన్నారు. రెండు అంతస్తులు ఇల్లు నిర్మించాలనుకుని పనులు ప్రారంభించి ఒక్క స్టేర్ వరకే నిర్మాణం చేసి కాంట్రాక్టర్ మధ్యలో ఆపేశారన్నారు. ఆఫీసర్ల పర్యవేక్షణ కరువై అడిగే వారు లేక గత మూడేళ్ల నుంచి అసంపూర్తి ఇండ్లు దర్శనం ఇస్తున్నా యన్నారు. అట్టి అసంపూర్తి ఇండ్లలోనే స్థానికులు కొంతమంది



గేదెలను కట్టేయడంతో పాటు కొంతమంది గూడు లేని వారు నివాసం ఉంటున్నారన్నారు. ఈ ఆరు గ్యారెంటీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు మండల కేంద్రంలో ప్రస్తుతం కొంత మంది వరకే మంజూరు అవుతున్నందున ఈ అసంపూర్తిగా ఉన్న వాటిని కూడా పూర్తిచేసి పంచితే మరింత మంది పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయంలో జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే సంబంధిత ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. అట్టి అసంపూర్తిగా నిర్మాణం చేసిన ఇండ్లను పూర్తి చేయించి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మునగాల గ్రామంలోని పేదలకు పంచాలని కోరారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి
### నూతన విద్యా విధానాన్ని రద్దు చేయలి
### కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న యుజిసి ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలి
### -ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు
### పోచంపల్లిలో ఎస్ఎఫ్ఐ ర్యాలీ




**భూదాన్ పోచంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు అన్నారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 5వ మహాసభల సందర్భంగా విద్యార్థులతోటి ప్రదర్శన నిర్వహించి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తుంగలో తొక్కడడానికి యూనివర్సిటీలో యుజిసి ప్రతిపాదనను తీరలేపిందని, ఈ ప్రతిపాదన వల్ల రాష్ట్ర యూనివర్సిటీల మీద పూర్తి అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలో వెళుతుందని




ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని దీనిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై దాడులు పెంచుతుంది, శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను మోద్దుపరిచే విధంగా అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన పేరు చెప్పి సంవత్సరం గడుస్తున్నా గానీ విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫ్లమైందన్నారు. రాష్ట్రంలో విద్యా మంది విద్యాశాఖ మంత్రి లేక విద్యారంగం గాడి తప్పిందని, స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన రాజిలేని పోరాటాలు నిర్వహిస్తుందని, 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ ఇప్పటికీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని, విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ అగ్రగామి సంఘంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ వేముల నాగరాజు కాసుల నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి గంగాదేవి సాయినాథ్ జిల్లా కమిటీ సభ్యులు జగన్ శ్రీనివాస్ ఉదయ్ పవన్ ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నరసింహ కోట రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు జగన్ లింగారెడ్డి మాజీ జిల్లా నాయకులు మధు శ్రీహరి అనిల్ వికాస్ నందు విక్రమ్ రాకేష్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న చెరువుగట్టు క్షేత్రం

**నార్కట్ పల్లి జనవరి 31( ప్రజా జ్యోతి)** కొలిచిన వారికి కొంగుబంగారంగా, పిలిచిన వారికి చల్లని దైవంగా, అనారోగ్యాలను పారద్రోలి ఆయురారోగ్యాలు ప్రసాదించే స్వామిగా విరదలుతున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 2 నుండి ప్రారంభమై 9 వరకు అంగరంగ వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో దేవాలయం ఆకర్షణీయంగా ముస్తాబయింది. ప్రతి ఏటా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులకు ఇలాంటి అవాంఛనీయమైన సంఘటనకు చోటు చేసుకోకుండా, ఇబ్బందులను భక్తులు ఎదుర్కోకుండా దేవాలయ సిబ్బంది అన్ని రకాల ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.



# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు సాగిస్తాం: సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు



**హుజూర్ నగర్ జనవరి 31 (ప్రజా జ్యోతి)** ప్రజాసమస్యలపై సమరశీల పోరాటాలు సాగిస్తామని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారావు పాండు అన్నారు. శుక్రవారం నాలుగో శాఖ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సంగారెడ్డిలో జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభల్లో ప్రజా సమస్యలపై అనేక తీర్మానాలు చేయడం జరిగిందని ఆ తీర్మాలు అమలు చేయడం జరిగిందని,అన్ని సామాజిక వర్గాల సమస్యలను తీసుకొని దశలవారి పోరాటాలు సాగిస్తామన్నారు. పోరాటల తోలపాటు మతోన్మాదం పైన,మనువాదం పైన, రాజ్యాంగాన్ని కాపాడేందుకు పార్టీ నికరంగా ముందుకు పోతుంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయాలని,లేకుంటే ప్రత్యక్ష పోరాటాలకు దిగువల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రస్తుతం గ్యారెంటీలు అమలకు మండలంలో ఒక గ్రామాన్ని ఎన్నుకుందని,ఆ గ్రామంలోని కొందరు రైతులకు చెందిన వ్యవసాయ భూములు వేరే రెవిన్యూ పరిధిలో ఉండడంతో వారికి లబ్ధి చేయకూరదని అంటున్నారని,ఆభూములను గుర్తించి గ్రామంలో ఉన్న ప్రతి రైతుకు ఏ రెవెన్యూ పరిధిలో ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు,శీలం శ్రీను,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, నర్సింగ్ లింగమ్మ,శాఖ కార్యదర్శులు రేపాకుల వీరస్వామి,దుగ్గి వేణు,ఇందిరాల నరసయ్య రేపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**- శుక్రవారంతో ఐదు రోజులపాటు ముగిసిన ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు**

**- పెద్ద ఎత్తున తరలి వచ్చిన ఆర్యవైశ్య ప్రముఖులు**

**- ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న మహిళలు**







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాజ్యోతి):** లోక పావని శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. మొట్ట మొదటిసారిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం,వాసవి మాలాధారణ కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు శుక్రవారం 5 రోజు పూర్ణాహుతి తో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. 102 గోత్రీకులచే హెూమము,మహాపూర్ణ హుతి నిర్వహించారు. మహిళల పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాతకు ముడుపులు సమర్పించుకు న్నారు. అమ్మవారికి చీరలు,రవిక ముడుపులు,ఒడి బియ్యం పోసి చల్లగా చూడాలని కోరుకున్నారు. అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవము సందర్భంగా ఊహించిన రీతిలో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో దేవాలయం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా దేవాలయం మాలాధారణ కమిటీ అన్ని ఏర్పాటు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ తది యరాధన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం,శ్రీ వాసవి మాల ధారణ కమిటీ,అన్ని వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు సింగిరి రవీందర్,ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు,కోశాధికారి పోలా రాధాకృష్ణ శ్రీ వాసవి మాలా ధారణ కమిటి నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్,కలకోట లక్ష్మయ్య,ఈగా దయాకర్,కక్కిరేణి శ్రీనివాసు,తోట శ్యామ్,గుండా శ్రీధర్,రాచర్ల కమలాకర్,చల్లా లక్ష్మి కాంత్,వెంపటి శబరి,యామా సంతోష్,రాచకొండ శ్రీనివాసు,నూక రవి,రుద్రంగి రవి,మంచాల శ్రీనివాస్ గుమ్మడవెల్లి శ్యామ్,వెంపటి రవి తేజ,దేవర శెట్టి సత్యనారాయణ,బజ్జూరి శ్రీనివాసు,జూలకంటి నాగరాజు,శ్రీరంగం రాము,కలకోట అనిత,బిక్కుమళ్ళ లక్ష్మి,పబ్బతి వసంత,దేవర శెట్టి ఉమా రాణి,రాచకొండ జ్యోతి,తేడ్ల పల్లవి,మిట్టపల్లి రమేష్ శ్రీదేవి,గుండా ప్రేమ లత,మొరిశెట్టి నివేదిత తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలి

**- డి ఎం అండ్ హెచ్ ఓ పుట్ల శ్రీనివాస్**



**హాలియా,జనవరి31(ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్నటువంటి మెడికల్ ఆఫీసర్లు విధి నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని ఎవరినీ ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు బాధ్యతగా మెలిగి సిబ్బంది పని తీరుపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. దీంతోపాటు ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న ఫార్మసీలు అన్ని రకాల మందులు అందుబాటులోకి ఉంచాలని ఆదేశించారు. జిల్లా ప్రధాన కేంద్రంలో అందిస్తున్నటువంటి సేవలను ఆరుగు కేంద్రాల్లో సైతం అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఫీల్డ్ సిబ్బంది ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎప్పటికప్పుడు ప్రజల డేటా, గర్భిణీ స్త్రీలు,ప్రసవాలు తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,డాక్టర్ రవి కుమార్,డాక్టర్ గీతావాణి,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,మండల వైద్యాధికారి రామకృష్ణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తారు నాయక్,పి హెచ్ ఎన్ లూర్దు మేరీ, సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు, సిబ్బంది సైదులు దయాసాగర్, జావిద్,మహమ్మద్ పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారాయి మానుకో...

# ఆరోగ్యాన్ని కాపాడుకో

**-హాలియా సర్కిల్ ఎక్సైజ్ శాఖ సీఐ కల్పన**




**నిడమనూరు,జనవరి 31(ప్రజాజ్యోతి):** సారాయి మానుకో... ఆరోగ్యాన్ని కాపాడుకో అని ప్రజాలకు హాలియా సర్కిల్ ఎక్సైజ్ శాఖ సీఐ కల్పన అవగాహన కల్పించారు. గ్రామాలు, తండాల్లో నాటు సారా కాసిన, నిల్వ చేసిన ,అమ్మినా, నల్లబెల్లం రవాణ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హాలియా ఎక్సైజ్ సీఐ కల్పన హెచ్చరించారు. శుక్రవారం త్రిపురారం మండలంలోని పలు తండాలో హాలియా సర్కిల్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు అకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్యా తండాలో సారాయితో పట్టుబడ్డ ధనావత్ బుల్లిపై సారా కేసు నమోదు చేసి నాలుగు రోజుల పాటు రిమాండ్ చేసి నల్లగొండ జైలుకు తరలించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా లోక్యాతండాలో గుడుంబా దాని దుష్ప్రయోజనాలపై తండా వాసులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎక్సైజ్ సీఐ కల్పన మాట్లాడుతూ.. తెలంగాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని గుడుంబా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేపట్టిన నెల రోజుల ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎక్సైజ్ డీసీ, ఈఎస్ ఆదేశానుసారం హాలియా సర్కిల్ ఎక్సైజ్ శాఖ ఆద్వర్యంలో గ్రామాలు, తండాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జెక్క రాంబాబు, సంపత్ కుమార్, శ్రీను. వసంత, జాహంగీర్, రహీం, తదితరులు, పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమం

**- మందకృష్ణ మాదిగ సాంస్కృతిక ప్రదర్శన సభ**




**గరిడేపల్లి,జనవరి 31(ప్రజా జ్యోతి):** లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి నాయకులు తరలి వెళ్ళారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పిట్ట పిచ్చయ్య మాదిగ ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు వందమంది డప్పు కళాకారులతో మందకృష్ణ మాదిగ సాంస్కృతిక ప్రదర్శన సభకు సూర్యాపేట తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు కడప దేవదానం,మంద భిక్షం మాదిగ,సీనియర్ నాయకుడు ఎడవల్లి బాటసారి,వీరస్వామి డప్పు కళాకారులు అమరవరపు సతీష్, వీరబాబు,శోభన్,కల్పనా, అపర్ణ,స్వరూప,సుజ ాత, ఎలీషా,రేణుక,రాణి,చంద్రకళ, అనురాధ,సంధ్య,రమణ, లక్ష్మి,వీరమ్మ,సంధ్య, కుమారి, నాగమణి,మున్ని,నాగరాణి, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చనలు



**వలిగొండ జనవరి 31(ప్రజాజ్యోతి న్యూస్):** మండలకేంద్రంలోని శ్రీ సాయిబాబా, పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో శుక్రవారం ఆర్యవైశ్యుల ఇలవేలుపు శ్రీ కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ అభిషేకాలు చేసి, సామూహిక కుంకుమార్చన చేసి ఒకరికొకరు వాయినాలు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోకల రజిత. బచ్చు స్వాతి గజ్జల అరుణ్ జ్యోతి చీకటిమల్ల పావని చీకటం వల్ల వీణ డోగిపర్తి స్వాతి. గౌరీశెట్టి పారిజాత గట్టు భారతమ్మ అప్పిశెట్టి జ్యోతి ములుగు మాధవి వివిధ గ్రామాల ఆర్యవైశ్య మహిళలు

## జీతాలు ఇప్పించాలని కలెక్టర్ కు వినతి



**నల్గొండ, జనవరి 31 (ప్రజాజ్యోతి)** గత మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని జిల్లాలోని ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో జేఏసి సభ్యులు శుక్రవారం జిల్లా కలెక్టర్ త్రిపాటికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ జిల్లా అధ్యక్షులు దాసరి రాజు, టెక్నికల్ అసిస్టెంట్స్ జిల్లా బాధ్యులు రమణ, యాదగిరి, ఇసిల జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఈసం నాగరాజు, ఏపిఓ ల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గుంటుక వెంకటేశం, గోపాల్ రెడ్డి, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ కి ఘన నివాళులు



**మిర్యాలగూడ, జనవరి 31, ( ప్రజాజ్యోతి ):** ప్రజా చైతన్యాన్ని రగిలించిన ప్రజా యుద్ధనౌక,ప్రజా గాయకుడు గద్దర్ 76వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తన ఆట పాట మాటల ద్వారా ప్రజలను చైతన్య పరచిన గొప్ప కళాకారుడు గద్దర్ అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం గద్దర్ కి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్లగిరి కాంతయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్ మాల మానాడు రాష్ట్ర నాయకులు ఎలిజాల ఏడుకొండలు నాగటి గిరి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వాసి మామిడి రామారావుకి డాక్టరేట్

**- సామాజిక సేవ ,విద్యలో డాక్టరేట్ ప్రధానం**

**- శాలివాహన(కుమ్మరి) బిడ్డకు డాక్టరేట్**




**కోదాడ టౌన్, జనవరి 31 (ప్రజా జ్యోతి):** కోదాడవాసి మామిడి రామారావు కి సామాజిక సేవ విద్యలో చేసిన కృషికి గుర్తింపుగా వెల్ ఎడ్యుకేషనల్ ఎండ్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కానిస్ట్యూషనల్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ అందించినట్లు ఆయన ఓ ప్రకటనలో శు క్రవారం తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలోని శాలివాహన ( కుమ్మరి ) కులానికి చెందిన మామిడి రామారావు సామాజిక సేవ విద్యలు డాక్టరేట్ అందడంతో కుల బంధువులు, స్థానిక నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఏ ఎఫ్ ఈ డి డైరెక్టర్, ఎంపీ అశోక్ తాకూర్, పాల్గొన్నారని తెలిపారు.



# జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి

**అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు**

**గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ఆర్ హయాంలోనే పట్టాలు**

**సుప్రీంకోర్టు నిర్ణయం మేరకు ఆలస్యం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**క్రీడా పోటీల్లో గెలుపొందిన జర్నలిస్టులకు బహుమతుల ప్రదానం**

**అర్హులైన జర్నలిస్టులకు ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50 శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డుల అందజేత**








**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** అర్హత కలిగిన పేద జర్నలిస్టులందరికీ ఇల్లు స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవోస్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన జర్నలిస్టులకు బహుమతు ప్రధానం చేయడంతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50 శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకాన్ ఆస్పత్రి సౌజన్యంతో 50 శాతం రాయితో కూడిన ఉచిత వైద్య సేవలను అందించడం అభినందనీయం అన్నారు. నల్లగొండ పట్టణంలో అర్హత కలిగిన జర్నలిస్టులకు గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాని సుప్రీంకోర్టు నిర్ణయం మేరకు పట్టాల పంపిణీ ఆలస్యం జరుగుతుందన్నారు. ఇప్పటికే పట్టణంలో పేదలందరికీ ఇండ్లను ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని పేద విలేకరులందరికి కూడా అందులో అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతి ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం జరుగుతుంది అన్నారు. ఐఐటి, ఎంబిబిఎస్ వంటి వాటిల్లో ప్రతిభ చాటిన పేద విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడైనా ప్రతిభ కనబర్చిన వారికి ప్రతి ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నల్లగొండ పట్టణాభివృద్ధికి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఘాట్ రోడ్ నిర్మాణంతోపాటు కోట్ల రూపాయల వ్యయంతో అనేక కార్యక్రమాలు చేపడం జరిగింది అన్నారు. జర్నలిస్ట్ సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కోటగిరి దైవాదినం, ఏచూరి భాస్కర్, పహిముద్దీన్, గుండె గోని జయశంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులి మామిడి మహేందర్ రెడ్డి గాదె రమేష్, కోశాధికారి దండంపల్లి రవికుమార్ తదితరు పాల్గొన్నారు .

## సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీలా సత్యనారాయణ జయంతి వేడుకలు

**- పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,శ్రమయేవ జయతే అనే సిద్ధాంతాన్ని నమ్మి సుధాకర్ పివిసి పైపుల కంపెనీని స్థాపించి అనతికాలంలోనే పెద్ద పారిశ్రామికవేత్తగా ఎదిగి,రెండు సార్లు సూర్యాపేట పట్టణ పురపాలక సంఘం చైర్మన్ గా పనిచేసి,పట్టణ అభివృద్ధి కి కృషి చేసి,చివరిదాకా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పరితపించి,ప్రతిష్ఠాత్మక రాష్ట్రపతి అవార్డును పొందిన మీలా జయంతి సందర్భంగా వారిని ఘనంగా స్మరించుకుంటూ,మా నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్,మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీను,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి,నాగుల వాసు, సేవదాల్ చీఫ్ ఆలేటి మాణిక్యం,జిల్లా కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి,పందిరి మల్లేష్ గౌడ్, సాజిత్,దంతాల సాయి నవీన్,ఇజ్రార్ అహ్మద్,మధుకర్ రెడ్డి,కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన డ్రైవింగ్ కోసం కృషి చేయాలి....!

**- భద్రతా మాసోత్సవ ముగింపు సభలో ఎం వి ఐ వీరాస్వామి**





**మిర్యాలగూడ, జనవరి 31, ( ప్రజాజ్యోతి ): –** డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలు సురక్షితంగా నడిపేందుకు కృషి చేయాలని, ప్రమాదాలు నివారించేందుకు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. వీరాస్వామి కోరారు. శుక్రవారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మాసొత్సవాలల్లో తమ పరిధిలోని అన్ని మండలాలు, పట్టణాల్లో లారీ, బస్సు, ఆటో డ్రైవర్లు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో భారీ కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో ఎవరూ సెల్ ఫోన్లు మాట్లాడవద్దని, మద్యం సేవించ వద్దని ఆయన తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో రిక్షా డ్రైవర్లకు కార్నర్ మీటింగులు నిర్వహించి అవగాహన కల్పించామని టూ టౌన్ పోలీసు ఇన్స్పెక్టర్ పి. నాగార్జున అన్నారు. సమావేశంలో సుమారు 250 మంది డ్రైవర్లు, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, సురేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎస్కే చాంద్ పాషా పాల్గొన్నారు.

# బడ్జెట్లో ప్రాధాన్యత రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించాలి

## - మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ, జనవరి 31, ( ప్రజాజ్యోతి ): -** వచ్చే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రాధాన్యత రంగాలకు నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఉండాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సిపి ఏం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అమలులో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. గత ఆర్థిక సంవత్సరంలోనే 6 గ్యారంటీలకు సరిపోను నిధుల కేటాయించాకుండ ఆ పథకాలు నీరు గార్చారని ఆరోపించారు. పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ, విద్యా, వైద్య రంగాలకు తగినన్ని నిధులు కేటాయించాలన్నారు. ఋణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదని, రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రేపు మాపు అంటూ ఊరికో కోడి, ఇంటికో ఈక అన్న చందంగా మండలంలో ఒక గ్రామానికి ఇస్తూ కాలయాపన చేస్తున్నారనీ ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు 12,000 రూపాయలు, మహిళలకు 2,500 రూపాయలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర విభజన చట్టం కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామపంచాయతీలకు సంవత్సరం పూర్తయినా ఎన్నికలు నిర్వహించలేదని, స్పెషల్ ఆఫీసర్ పాలనలో ఉన్నాయని, ఎన్నికలు జరిగితే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి. మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి. వెంకటేశ్వర్లు, సిఐటియు సిపిఎం ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సిఐటీయు పట్టణ కార్యదర్శి టి. రామ్మూర్తిటీ, కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు రెమిడాల పరశురాములు, సిహెచ్. వేంకన్నలు పాల్గొన్నారు.

# అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను అమర్చితే కఠిన చర్యలు

**- గత నెల రోజుల వ్యవధిలో 24 ద్విచక్ర వాహనాలకు జరిమానాలు**
**- అధిక శబ్దం పర్యావరణానికి విఘాతం**
**- కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ ఎంవిఐ జిలాని**




**కోదాడ టౌన్, జనవరి 31 (ప్రజా జ్యోతి):** అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను వినియోగించడం నేరం అని కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. అధిక శబ్దం ఇచ్చే సైలెన్సర్ల పట్ల కలిగే నష్టాలను శుక్రవారం ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద వాహనచోదకులకు జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా ఎస్సై మల్లేష్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనాలకు చట్ట విరుద్ధమైన అతి ధ్వని చేసే సైలెన్సులను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత శబ్దకాలుష్యం, ధ్వని కలుగజేసే సైలెన్సర్లను ఉపయోగించకూడదని యువత ఇలాంటి వాటి పట్ల దూరంగా ఉండి లక్ష సాధన కోసం శ్రమిస్తూ... బాగా చదివి జ్ఞానం సంపాదించుకోవలని అన్నారు. సురక్షత దృష్టితో ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించాలన్నారు. అధిక ధ్వని కలిగించే సైలెన్సర్లను అమర్చిన వారు వాటిని తొలగించాలని లేదంటే జరీమానా విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

**ధ్వని కాలుష్యం వల్ల కలిగే నష్టాలు**

వినికిడి లోపంతో పాటు మానసిక వ్యాధులు కలుగుతాయని అంతే కాకుండా గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు ఈ శబ్దం వింటే పెను ప్రభావం చూపుతుదని వాహన చోదకులకు అవగాహన కల్పించారు.. యువత ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు.

**గత నెల రోజుల వ్యవధిలో 10 ద్విచక్ర వాహనాలకు జరిమానాలు**

గత నెల రోజుల వ్యవధిలో ద్విచక్ర వాహనాలకు చట్ట విరుద్ధమైన అతి ధ్వని చేసే సైలెన్సులను ఉపయోగించిన 10 మంది వాహన చోదకులకు జరిమానాలు విధించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## సూర్యాపేట పట్టణంలోని బాలికల గిరిజన హాస్టల్ లో జరిగిన ఫుడ్ పాయిజన్ పై

# సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాజ్యోతి):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని బాలికల గిరిజన హాస్టల్ లో జరిగిన ఫుడ్ పాయిజన్ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అని అదనపు కలెక్టర్ రాంబాబుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, సూర్యాపేట పట్టణంలోని బాలిక గిరిజన హాస్టల్ లో నాణ్యమైన సరుకులను అందజేయకపోవడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో దశలవారీగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. దీనిపైన సమగ్రంగా విచారణ జరపాలి. ఈ విధంగా హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్ కేసులు ఎందుకు పెరుగుతున్నాయో తెలపాలి. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించకపోవడంతో నాన అవస్థలు పడుతున్నారు. తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, మోషన్స్, వాంతింగ్స్ తో ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని సామాజిక




వర్గాల సంక్షేమ హాస్టల్స్ లో వైద్యాధికారులు ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్లు పరిశీలన చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం.

**శుక్రవారంతో ఐదు రోజులపాటు ముగిసిన ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు.**




**రామన్నపేట జనవరి 31 ప్రజాజ్యోతి.** లోక పావని శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం రామన్నపేట కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు శుక్రవారం 5 రోజు శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాతకు ముడుపులు సమర్పించుకున్నారు. అమ్మవారికి ,ఒడి బియ్యం పోసి చల్లగా చూడాలని కోరుకున్నారు. అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి లక్ష్మి, కంశెట్టి రాణి, కొత్త మాసు శోభారాణి, తమ్మిశెట్టి ధనలక్ష్మి, తమ్మిశెట్టి జ్యోతి, భోగి పార్టీ పద్మ, షీలా వందన, కొత్త మాసు భవాని, తడకమళ్ళ సంపూర్ణ, కొత్త మాస స్వాతి, ఉప్పు సరిత ,కొంపెల్లి నీరజ, కొంపెల్లి మౌనిక, తాడిశెట్టి పద్మ, కొంపెల్లి విజయానందం,కంశెట్టి రాధా కిషన్, తమ్మిశెట్టి అంజయ్య, కొంపెల్లి నరసయ్య, కొంపెల్లి సురేష్, కొత్తమాసు మధుసూదన్, కొత్త మాసు నవీన్ కుమార్, కొత్త మాస శ్రీనివాస్, షీలా నాగభూషణం, భోగిపాటి సుభాష్, తాడిశెట్టి బాలరాజు , గౌల్సాని మధునయ్య, కంశెట్టి రాంబాబు, కొంపెల్లి రాము పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ సభ్యులకు

# డప్పులు బహుకరణ

## - అందజేసిన కదిమల్ల గోపాల్ రెడ్డి



**రామన్నపేట జనవరి 31 ప్రజా జ్యోతి** లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన సన్నాహ సమావేశం కు కందిమల్ల యువసేన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి నీర్నెముల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అభ్యర్థన మేరకు సుమారు 21 వేల రూపాయలు వెచ్చించి 30 డప్పులను గ్రామ ఎమ్మార్పీఎస్ శాఖకు అందజేశారు. బహుకరణ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజివి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్ మాదిగకు డప్పులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సాయిలు మాదిగ, నోముల విష్ణు మాదిగ, నోముల కృష్ణ మాదిగ, ముత్యాల శివ మాదిగ,చిప్పలపల్లి మధు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరితనం భరించలేక ఆత్మహత్య



**నల్లగొండ, జనవరి 31 (ప్రజా జ్యోతి)** ఒంటరితనం భరించలేక నల్లగొండ మండలం బట్టపోతుల గూడానికి చెందిన 88 సంవత్సరాల వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నల్లగొండ రూరల్ ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం కొంతకాలం క్రితమే భార్య చనిపోయి, పిల్లలు కూడా లేని బట్ట పోతుల గూడెం గ్రామానికి చెందిన సుంకరబోయిన మల్లయ్య (88) కొంతకాలంగా ఒంటరితనంతో బాధపడుతూ రెడ్డి కాలనీ లోని వ్యవసాయ భూమి వద్ద ఎలుకల మందును ఆఫీసర్ చాయిస్ క్వార్టర్ బాటిల్ లో కలుపుకొని త్రాగి అక్కడికక్కడే చనిపోయినాడు. మల్లయ్య చెల్లెలు పాక రాములమ్మ, భర్త బిక్షమయ్యా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు



**రామన్నపేట జనవరి 31 ప్రజా జ్యోతి** స్థానిక మండల కేంద్రంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ లో ఈ రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ మార్గ నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్గా నీల స్ఫూర్తి, డీఈవోగా గొరిగే బావిక, ఎంఈవోగా ఏళ్ల భవిత, కరస్పాండెంట్ గా ముడిపల్లి దీక్షిత, ప్రిన్సిపల్ గా ఫహమీదా వ్యవహరిం చగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాలకు సంబంధించిన టువంటి ఒకరోజు నిర్వహణను ఉదయం 9 గంటలనుండి విద్యార్థులే నిర్వహించి రెగ్యులర్ ఉపాధ్యాయులు, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వహించి ఉపాధ్యాయుల మన్నలను పొందారు. అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులందరికీ బహుమతులు ప్రదానం చేసారు . ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ గారు విద్యార్థులను ఉద్దేశించి ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని, ఉపాధ్యాయుడు ప్రతి పిల్లవాడిని అర్థం చేసుకొని తరచూ వాళ్ళని ప్రేరేపిస్తూ వారిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తులను వెలికి తీసే ప్రయత్నం చేయాలని ఇది ప్రతి ఉపాధ్యాయుడి భాధ్యత అని తెలియచేసారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలని తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బోధన సిబ్బంది నియామక ప్రక్రియ

# తాత్కాలికంగా రద్దు

**నల్గొండ, జనవరి 31 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ వైద్య కళాశాల లో డాక్టర్ విభాగం నందు బోధన సిబ్బంది నియామక ప్రకటనను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తదుపరి నూతన నియామక ప్రకటన ఎన్నికల కోడ్ ముగిసిన పిదప తెలియజేస్తామని తెలిపారు.

# భూతగాదాల నేపథ్యంలో.... హత్యాయత్నం

**వ్యక్తిపై కత్తులతో దాడి... తీవ్రగాయాలు, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స**



**మిర్యాలగూడ, జనవరి 31, ( ప్రజాజ్యోతి ):** భూ తగాదాల నేపథ్యంలో వ్యక్తిపై ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో జరిగింది. పోలీసులు బాధితుల కథనం మేరకు దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన అల్లం మహేష్, మంద శేఖర్ కుటుంబాల మధ్య భూమి పంచాయతీలున్నాయి. గతంలో కూడా పలుమార్లు ఘర్షణలకు పాల్పడ్డారు. శుక్రవారం బాధితుడు అల్లం మహేష్, తన మేనమామలు పాతనబోయిన నవీన్, మధులతో కలిసి మిర్యాలగూడ లోని కోర్టు సముదాయం ఎదుట లాయర్ వద్ద నోటరీ చేయించుకునేందుకు వచ్చారు. వారిని గమనించిన నిందితులు మంద శేఖర్, మంద మహేష్‌లు వారి వద్దకు వెళ్లి మాట్లాడే పని ఉందంటూ అల్లం మహేష్‌ను పక్కకు తీసుకువెళ్లి దాడికి పాల్పడి, కత్తులతో పొడవడంతో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు బంధువులు అక్కడి చేరుకునేసరికి నిందితులు అక్కడినుండి జారుకున్నారు. వెంటనే చికిత్స నిమిత్తం మహేష్‌ను పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాధితుడి మేనమామ నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

# రంగశాయి రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు:-గుత్తా సుఖేందర్ రెడ్డి

**-ఎడవెల్లి రంగశాయి రెడ్డికి పలువురు నివాళులు**



**నిడమనూరు,జనవరి 31(ప్రజాజ్యోతి):** రంగశాయి రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి రంగశాయి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగా శుక్రవారం నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామంలో రంగశాయిరెడ్డి నివాసానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎడవెల్లి రాజ శేఖర్ రెడ్డి, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి కేశవ రెడ్డి, మేరెడ్డి వెంకట్ రెడ్డి, రాహుల్, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి. ఎడవెల్లి వల్లపురెడ్డి, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ సర్పంచ్ లు ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, మంజుల సీతారాములు పాల్గొన్నారు.

# పదవతరగతి ఫలితాల్లో జిల్లాను ప్రధమ స్థానం లో ఉంచాలి

**- ఇమాంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆకస్మిక సందర్శించిన**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 31(ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఉన్నత ఆశయం తో చదివి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం ఇమంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకి వడ్డించే మధ్యాహ్న భోజన నాణ్యతను అలాగే మెనూ పరిశీలించి విద్యార్థులతో కలిసి వారితో ముచ్చటిస్తూ సహపంక్తి భోజనం చేశారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుంది,ఏమేమి మీకు వడ్డిస్తున్నారు అనే వివరాలు విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. విద్యాం ర్థులు ఏవిధంగా చదవాలి,పరీక్షలు ఎలా రాయాలని పలు సూచనలు విద్యార్థులకు కలెక్టర్ చేశారు. తదుపరి పాఠశాలలో నిర్వహిస్తున్న కెరియర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అనే రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ఉన్నత పాఠశాలకు సంబంధించి హాజరవుతున్న యాక్టివ్ టీచర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల్లో స్ఫూర్తిని నింపారు. పదో తరగతి విద్యార్థులకు సరియైన మార్గ నిర్దేశం చేయవలసిందిగా,చక్కని సలహాలు ఇవ్వాల్సిందిగా,విద్యార్థుల్లో దాగి ఉన్న భయాన్ని తొలగించాలని ఒత్తిడిని గుర్తించి పరిష్కరించాలని భవిష్యత్తులో వారు స్థిరపడేలా సరియైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు రానున్న 50 రోజుల సమయాన్ని సద్విని యోగం చేసుకుని మంచి జిపిఎతో పాటు నాణ్యమైన ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చక్కటి ప్రతిభ గల వారని వారి ప్రతిభకు తగ్గ ఫలితాలు విద్యార్థుల ఫలితాల ద్వారా ప్రస్ఫుటం కావాలని సూచించారు. పదవతరగతి ఫలితాలలో జిల్లాను ప్రధమ స్థానం లో ఉంచేందుకు ఉపాధ్యాయులు,విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు ప్రేరణ ఇచ్చే క్రమంలో అత్యంత నిరుపేద స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి సహకారంతో,మార్గ నిర్దేశకత్వంలో ఒక జిల్లా కలెక్టర్ గా జీవితంలో స్థిరపడడానికి కారణమయ్యారని కావున విద్యార్థి బావి జీవితానికి ఉపాధ్యాయుడు పాత్ర ఎంత ప్రధానమైనదనే విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్,క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్ధన్,ప్రిన్సిపాల్ బి. రమేష్ రిసోర్స్ పర్సన్స్ మారం పవిత్ర, శ్రీనివాస్,వెంకటేశ్వం ర్లు,జాఫర్,రమేష్ బాబు,చంద్రశేఖర్ రెడ్డి,బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సకల విద్యాప్రదాయిని

**సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠాం, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. "విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్టను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది.**

సర్వశక్తిమయి అయిన జగదంబను వాక్కు, బుద్ధి, జ్ఞానాల స్వరూపిణిగా భావన చేస్తే... ఆ రూపమే సరస్వతీదేవి. ఆమెను ఆరాధించే గొప్ప పర్వదినం మాఘ శుద్ధ పంచమి. దీనినే 'శ్రీ పంచమి' అని కూడా అంటారు. సరస్వతీదేవిని 'జ్ఞానం దేహి స్మృతి దేహి విద్యాం విద్యాధి దేవతే ప్రతిష్ఠాం, కవితాం దేహి శక్తిం శిష్య ప్రబోధితాకామ్' అని 'బ్రహ్మవైవర్త పురాణం' వర్ణించింది. "విద్యాధిదేవత అయిన సరస్వతీ దేవి జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి. విద్యను, ప్రతిష్టను, కవితాశక్తిని ఆమె అనుగ్రహిస్తుంది. శిష్యులను జ్ఞానవంతులుగా చేసే శక్తిని సమకూరుస్తుంది" అని భావం.

**ప్రాణశక్తి, జ్ఞాన శక్తి...**

ప్రతిభ, మేధ, శ్రద్ధ, స్ఫురణ, సాహిత్య సంగీతాది కళా నైపుణ్యాలు సరస్వతీ గుణాలు. పూర్వం గురువులు 'సరస్వతీ నమస్తుభ్యం' అంటూ ప్రార్థన చేయించిన తరువాత విద్యార్థులకు బోధన ప్రారంభించేవారు. అక్షరాభ్యాసానికి ముందు సరస్వతిని పూజించి, పలక మీద బలపంతో శివ పంచాక్షరిని రాయించే ఆనవాయితీ ఉంది. బ్రహ్మదేవుడు సరస్వతిని ఆరాధించి, జ్ఞానాన్ని పొంది... సృష్టిని ఆరంభించాడని పురాణాలు చెబుతున్నాయి. వాణి, భారతి, వీణాపాణి, విద్యావాచస్పతి, వాగ్దేవి, బుద్ధిధాత్రి, ప్రజ్ఞ... ఇలా ఆమెకు సహస్రాధికంగా పేర్లు ఉన్నాయి. లౌకికమైన విద్యలకు, పారమార్థికమైన బ్రహ్మవిద్యకు అధినేత్రి సరస్వతి. భ్రమ, బుద్ధిమాంద్యం, మతిమరపు, వాక్కులో లోపాలు తదితరాలను సమూలంగా నశింపజేస్తుంది కాబట్టి 'నిశ్శేష జాడ్యాపహా' అని సరస్వతీదేవిని వర్ణించారు. వేదాల్లో సరస్వతీ సూక్తాలు ఉన్నాయి. ప్రాణ శక్తిగా, జ్ఞానశక్తిగా పూర్వులు సరస్వతిని ఆరాధించారు. 'యా బ్రహ్మాచ్యుత శంకరః ప్రభృతిభిః దేవై సదా పూజితా..' సరస్వతీ దేవిని సర్వ దేవతలూ పూజిస్తారు.

**నాటి వ్యాసపురి... నేటి బాసర**

పురాణ గ్రంథాల ప్రకారం... వాల్మీకి మహర్షి... సరస్వతిని ఉపాసించి రామాయణ మహా కావ్య రచన చేశాడు. ఆ బాటలోనే వ్యాస మునీంద్రుడు కూడా నడచి వేదవిభజన చేశాడు. పురాణాలను ఆవిష్కరించి, మహా భారత, భాగవత, బ్రహ్మసూత్రాది రచనలు చేసి... భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ఆచార్యుడు అయ్యాడు. సరస్వతీ దేవిని సాక్షాత్కరించుకున్న వ్యాసుడు ఆ తల్లి ఆజ్ఞపై పరమ పావన గోదావరీ తీరంలోని వాసర క్షేత్రంలో ఆమెను సైకత మూర్తిగా ప్రతిష్ఠించాడు. ఆ రోజు మాఘ శుద్ధ పంచమి అనీ 'దేవీ భాగవతం' తదితర గ్రంథాలు పేర్కొంటున్నాయి వ్యాసపురిగా ప్రసిద్ధి చెందిన ఆ క్షేత్రం అనంతర కాలంలో 'బాసర'గా ప్రాచుర్యం పొందింది. సరస్వతీ కృపతోనే అపారమైన తత్త్వ విజ్ఞానాన్ని పొందానని చెప్పిన ఆది శంకరులు శృంగేరిలో శారదామాతను ప్రతిష్ఠించి, ఆరాధించారు. యాజ్ఞవల్క్యుడు గురు శాపం కారణంగా అభ్యసించిన విద్యలన్నిటినీ కోల్పోయాడు. సూర్యుడి సూచనల మేరకు సరస్వతిని ఉపాసించి ఆమె కరుణను పొందాడు. మళ్ళీ విద్వాంసుడయ్యాడు. మాఘ శుద్ధ పంచమి రోజున జన్మించిన సరస్వతీ దేవి తెలుపు వర్ణంలో వెలుగులీనుతూ ఉంటుంది. ఆమెకు ఇష్టమైన రంగు తెలుపు. తెల్లని పద్మం ఆమె పీఠం. హంస ఆమె వాహనం. తెల్లని పుష్పాలు ఆమెకు ఇష్టం. తెల్ల రంగు వస్త్రాలతో ఆమెను అలంకరించి, పూజించి, తెల్లని పాయసాన్ని నివేదిస్తే అనుగ్రహిస్తుందని పెద్దలు చెప్పారు. పుస్తక ధారిణి అయిన సరస్వతిని పుస్తక రూపంలోనూ పూజించవచ్చు. గాయత్రిగా, సావిత్రిగా, పరాశక్తిగా శ్రుతులు పేర్కొన్న సరస్వతిని శ్రీపంచమినాడు భక్తితో అర్చిస్తే సర్వ శుభాలు చేకూరుతానేది పెద్దల మాట.